స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 95 | ఆదివారం, 23 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 95 | SUNDAY, AUGUST 23, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

2 లో..

జీఓ నం.97ను తక్షణమే రద్దు చేయాలి

డా.బూర నర్సయ్య గౌడ్

## తెలంగాణలో విద్యా, పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం

• యూనివర్శిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ చర్చలు • హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం





హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. మిగతా 2లో..



## ప్రతి గ్రామం జీరో వేస్ట్‌గా మారాలి

• 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు • స్వచ్ఛ అలమండ కోడూరుగా మార్చిన గ్రీన్ అంబాసిడర్‌లకు సత్కారం • పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి మొమెంటోలు అందజేత

అనకాపల్లి , ఆగస్టు 22, (వార్త వేదిక సూర్య):

అలమండ కోడూరులో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛ అలమండ కోడూరుగా మార్చిన గ్రీన్ అంబాసిడర్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కారం చేసారు. పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి మొమెంటోలు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర, ఎంపీలు రమేష్, విజయ్ అనకాపల్లి జిల్లా ఎన్డీఏ కి కంచుకోట. .అనకాపల్లి అంటే బెల్లం ఒకటే కాదు ఇప్పుడు ఆర్సెలార్ మిట్టల్, డేటా సెంటర్లు, పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్. భవిష్యత్ లో అనకాపల్లి నెంబర్ 1 జిల్లాగా తీర్చి దిద్దుతాం అన్నారు. ఇంకేమన్నారంటే...ఉత్తరాంధ్ర కు మణిహారం గా ఏఎసఆర్ మిగతా 2లో..



## 3 దశాబ్దాల వెలిగొండ కల సాకారం

• ఆగస్టు 31న వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల • మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం అందించిన సీఎం • నిర్వాసితులకు చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి

అమరావతి, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య):

మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల ఆకాంక్షలు నెరవేరేలా వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి నీళ్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. క్యాంపు కార్యాలయంలో శనివారం వెలిగొండ నిర్వాసితులకు మడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెక్కును సీఎం చంద్రబాబు అందించారు. దీంతో ఇప్పటి వరకూ 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మొదటి విడతలో 2,557 కుటుంబాలకు రూ. 318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. శుక్రవారం మడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పరిహారాన్ని సీఎం చేతుల విదుగా అందించారు. 48 రోజుల్లోనే నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.768 కోట్లను చెల్లించింది. నిర్వాసితులకు మరో రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. వెలిగొండ నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆయా జిల్లాల ప్రజల 30 ఏళ్ల కలను సుసాధ్యం చేసి చూపించాం. సీఎంగా 1995లో ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు రైతులు సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. 1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి... 2026లో ప్రారంభిస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించేలా రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేశాం. నాడు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించటం నా అదృష్టం. ఈ ఏడాది ఎల్ నినో కారణంగా 50 శాతం లోటు వర్షపాతం ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాలేదు. చాలా పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇబ్బందులు ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇవ్వాలని సంకల్పించుకున్నాం. 2021లోనే దీనిని పూర్తి చేసి నీరివ్వాల్సి ఉన్నా గత పాలకులు చేసిన డ్రామాలతో అది సాధ్యం కాలేదు. పోలవరం పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, శ్రీశైలంలో నీరు పొదుపు చేసి ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చు. గంగా'గోదావరి' కావేరి అనుసంధానించాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించాను. ఐదు నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాల్లో సమస్యలు తీరిపోతాయి. దేశానికే నీటి సమస్య పరిష్కారమై నీటి భద్రత వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మేలు జరిగేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ నెల 31 తేదీన వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల చేస్తాం. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి నీరు ఇస్తాం. సెప్టెంబరులోనే హార్టికల్చర్ హబ్‌కు ఫౌండేషన్ వేస్తాం. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు ఉద్యాన ఉత్పత్తుల్ని ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది. గత పాలకులు ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేశారు. ఆర్థిక మిగతా 2లో..

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదు

• భూభారతి సదస్సులు, సాదాబైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలి • ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు • రూ.230కే సిమెంట్ బ్యాగ్.. పేదల సొంతింటి కల సాకారం • నిజామాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు స్థల పరిశీలన • ఉమ్మడి నిజామాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృత పర్యటన




నిజామాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టా లు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి మిగతా 2లో..




## కుప్పకూలిన ఏడంతస్తుల భవనం

2 లో..

• ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు • గచ్చిబౌలిలోని అజంయ్య నగర్‌లో ఘటన • 50 గజాల్లో ఏడంతస్తుల అక్రమ నిర్మాణంగా తేల్చిన అధికారులు • ఘటనా స్థలంలో ఫైర్, హైడ్రా, డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు • అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం: రంగనాథ్

## పెట్టుబడులకు తెలంగాణాని వేదికగా ఎంచుకోండి

• 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ • 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం • టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు • అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి • మంత్రి ఎస్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణకు రండి.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను ఇక్కడే ఊహిద్దాం.. ఇక్కడే ఆవిష్కరిద్దాం.. ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే పారదర్శక ప్రభుత్వం ఈ నాలుగు బలమైన స్తంభాలపై తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వం కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శనివారం జరిగిన 'గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్'2026'లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానం కేవలం గణాంకాల్లో కనిపించే ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి పునాదులు నిర్మించడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం మిగతా 2లో..



## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

• అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు • హైదరాబాద్ తరహాలో హౌజింగ్ టవర్స్ నిర్మాణం • నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 95 ఆదివారం 23 ఆగస్టు, 2026

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

నిజామాబాద్, (వార్త వేదిక సూర్య):

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడ తామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తా ఇవ్వడాని కి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నా రు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ది దారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరి యు గృహనిర్మాణ అంశాల విద అధికారుతో సవిక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయా ల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆరఎస్ ప్రభుత్వం 10 సంవత్స రాలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసేసిం ది. నిజామాబాద్ టౌన్ లో కూడ సుమారు 400 ఇండ్లను అసంపూర్తిగా వదిలేస్తే, ప్రజాప్రభుత్వం వచ్చాక వాటికి నిధులు కేటాయించి నివాసయోగ్యానికి అనుకూలం గా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, డ్రా పద్ధతిలో అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించడం జరిగింది. అదేవిధం గా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 3 కోట్ల 72 లక్షల 65 వేల చెక్కు అందజేశాము. రాబోయే 20 రోజుల్లో నిజామాబాద్ టౌన్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలు శ్రీకారం చుట్టబోతున్నాం. సొంత జాగలేని అర్హులైన నిరుపేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు. ఇక సిమెంట్ బస్తా ధర 330 వరకు ఉంది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి అది భారంగా కాకుడదు అనే ఆలోచనతో ప్రజాప్ర భుత్వం సిమెంట్ పరిశ్రమల యాజమాన్యం తో మాట్లాడి, ఒప్పించి 230 రూపాయలకే సిమెంట్ బస్తా అందించేలా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.



## వారాహి సిల్క్స్, సిల్వర్ జ్యువెలరీని ప్రారంభించిన మీనాక్షి చౌదరి, హీరో తేజ సజ్జ

హైదరాబాద్ : ప్రముఖ వస్త్ర, ఆభరణాల బ్రాండ్ వారాహి విస్తరణలో భాగంగా వారాహి సిల్క్స్ 6.0, వారాహి సిల్వర్ జ్యువెలరీ 2.0 లను వనస్థలిపురం క్రాస్ రోడ్‌లో హీరోయిన్ మీనాక్షి చౌదరి, హీరో తేజ సజ్జ కలిసి ప్రారంభించారు. వారాహి డైరెక్టర్లు మణిదీప్ యేచూరి, డా. స్పందన గారి మార్గదర్శకత్వంలో, నాణ్యత, ప్రత్యేక డిజైన్లు, సంప్రదాయం, ఆధునిక షాపింగ్ అనుభవాన్ని వినియోగదారులకు చేరువ చేయాలనే లక్ష్యంతో సంస్థ తన విస్తరణను కొనసాగిస్తోందని నిర్వాహకులు తెలిపారు. వనస్థలిపురంతో పాటు దగ్గరలోని పరిసర ప్రాంతాల వినియోగదారులకు వారాహి కలెక్షన్లు మరింత చేరువ చేసేందుకు వనస్థలిపురంలో తాము ఈ శాఖను ఎంచుకున్నట్లు, జూబ్లీ హిల్స్‌లో ప్రారంభమైన వారాహి సిల్క్స్ ప్రస్థానం అనంతరం కూకట్‌పల్లి, పాట్నీ, నెల్లూరు, విజయవాడలకు విస్తరించింది. ఇప్పుడు వనస్థలిపురంలో ఆరో స్టోర్ ప్రారంభంతో బ్రాండ్ తన విస్తరణను కొనసాగిస్తోందన్నారు.

# ప్రతి గ్రామం జీరో వేస్ట్‌గా మారాలి

(మొదటి పేజీ తరువాయి)

విమానాశ్రయం ఇటీవలే ప్రారంభించుకున్నాం. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ఆశలకు, కలలకు రెక్కలు తొడుగుతుంది. ఏఐ, డేటా సెంటర్ల గురించి చిన్నారులు కూడా మాట్లాడటం సంతోషంగా ఉంది. దేశంలో మొదటి సారి క్వాంటం కంప్యూటింగ్ మన రాష్టానికి తీసుకురావడం గర్వకారణం. వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లి కి గోదావరి నీళ్లు తీసుకువస్తున్నాం. డేటా సెంటర్ ల పై కొందరు లేని పోనీ దుష్ప్రచారం చేస్తున్నారు.వారికి డేటా సెంటర్ల వల్ల కలిగే లాభాలు తెలీదు. డేటా సెంటర్ నిర్మాణమే ఇంకా ప్రారంభమే కాలేదు. అప్పుడే నీళ్లు ఇంకి పోయాయని చెప్తున్నారు. డేటా సెంటర్ ఒకటి ప్రారంబిస్తే 5 వచ్చాయి. 5 గిగావాట్లు ఇక్కడికి వస్తే లక్షల మంది ఏఐ ప్రొఫెషనల్స్ తయారవుతారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరం అవుతుంది.. పోలవరం నుంచి వచ్చే నీళ్లు అనకాపల్లిలోని ప్రతి చెరువును నింపుతాం. అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదు. స్వచ్ఛమైన ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ కూడా. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛత గురించి, సమాజ హితం కోసం పని చేయాలని పిలుపు ఇస్తున్నాను.. ఇళ్లు, రోడ్లు, పరిసరాలు అన్ని మనవే అన్న భావనలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇక్కడి ధర్మ కోనేరును పునరుద్ధరించారు. పారిశుద్ధ్య కార్మికులను, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థలను అభినందిస్తున్నా. మనఊరు'మన బాధ్యత సంకల్పం అందరూ తీసుకోవాలి. మన ఇల్లు, వీధి, కార్యాలయం, స్కూల్, మార్కెట్ వంటి అన్నీ పరిశుభ్రంగా తయారవ్వాలి. అప్పుడే స్వచ్ఛమైన పర్యావరణం ఉంటుంది. 2047 నాటికి దేశం అగ్రదేశంగా వికసిత్ భారత్ గా మారుతుంది. ఏపీ కూడా 2047 నాటికి తలసరి ఆదాయం పెరుగుతుంది. గడచిన రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా చెత్తను పోగేశారు. దీంతో వర్షం పడిన సమయంలో భూగర్భ జలాల్లో కలుషితం అయ్యాయి. చెత్త నుంచి సంపద సృష్టించడం అంటే ఆశ్చర్యంగా చూశారు. చెత్తనుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాలు పెట్టి ఊరూరా పంపి వేస్ట్ తీసుకుని నిత్యవసర సరుకులు అందిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాం. స్వయం పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం రెండింతలు సంక్షేమం అందిస్తూ అభివృద్ధి చేస్తోంది. గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని రోడ్లు వేయలేదు. మేం రోడ్ల రూపు రేఖలు మార్చాం. ప్రజలు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలని పిలుపునిస్తున్నాను. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యతను ప్రజలే తీసుకోవాలి. అప్పుడే రాజకీయనేతలూ తప్పులు చేయరు. 5 ఏళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలను, నేరాలను, ఘోరాలనే నమ్ముకుంది. 2019'24 మధ్య నకిలీ మద్యం కారణంగా 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. ఇష్టానుసారంగా కల్తీమద్యంతో రాష్టాన్ని గొడ్డలి పార్టీ సర్వనాశనం చేసింది. ఇప్పుడు ప్రతీ నెలా 9 తేదీన వి భూమి' విహక్కు పేరిట రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. మెగా డీఎస్సీని అడ్డుకోడానికి 3 వందల పిటీషన్లు వేశారు. అవన్నీ ఎదుర్కొని ఉద్యోగాలిస్తే ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. క్రీడా కోటాలో ఉద్యోగాలిస్తే ఎందుకిచ్చారని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే వీటిని ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టే ప్రయత్నం జరుగుతోంది. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరిస్తున్నాను. ప్రజలూ మంచినీ చెడును విశ్లేషించి మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలి. రైవాడ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తాం.

# 3 దశాబ్దాల వెలిగొండ కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధితో పాటు ప్రాజెక్టులు కూడా పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజల్ని కోరుతున్నాను."అని ముఖ్యమంత్రి అన్నారు.

### పునరావాస ప్యాకేజీ పై నిర్వాసితుల సంతృప్తి

గత ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని.. నాటి సీఎం ప్రకాశం జిల్లాకు వచ్చినప్పుడు పరిహారం అడుగుతామని నోటీసులు ఇచ్చి బయటకు రాకుండా చేశారని.. ప్రాజెక్టు కింద పొలాలను కోల్పోయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సంతోషం కలిగించిందని వెలిగొండ నిర్వాసిత రైతు కాశిరెడ్డి అన్నారు. చంద్రబాబు చేతుల విదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని.. తాము కలగా భావించిన ప్రాజెక్టు తమ కళ్ల ముందే సాకారమైందని..తమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు రావటం సంతోషంగా ఉందని నిర్వాసిత రైతు బోగెం శ్రీనివాసులు అన్నారు. తమకు పరిహారం పూర్తిగా అందించిందని.. కాలనీల్లో వసతుల కల్పన బాగుందని నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవటం సంతృప్తిగా ఉందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, వెలిగొండ నిర్వాసితులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు తెలంగాణాని వేదికగా ఎంచుకోండి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. 2025-26లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (ఉSఆఖ) సుమారు రూ.17.82 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో నామమాత్రపు వృద్ధి రేటు 8 శాతంగా ఉండగా, తెలంగాణ 10.7 శాతం వృద్ధి నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత శక్తికి, విస్తరిస్తున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తూ తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్?2047' దార్శనిక ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశర చేస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది కేవలం భారీ ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదని, సంపద సృష్టితోపాటు ఆ సంపద ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న సంకల్పమని వివరించారు. ఈ లక్ష్యసాధన కోసం రాష్టాన్ని పరస్పరం అనుసంధానమైన మడు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు. టెక్నాలజీ, అత్యున్నత విలువ కలిగిన పరిశ్రమలు, సేవారంగాలకు కేంద్రంగా పట్టణ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దే అజఖీఇ, నగర పరిసర ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలను విస్తరించే ఖజఖీఇ, వ్యవసాయం, ఆహార శుద్ధి, గ్రావిణ పారిశ్రామిక రంగాలకు కొత్త జీవం పోసే ఖీంఖీఇ?ఈ మడు ప్రాంతాలు తెలంగాణ సమగ్ర ఆర్థిక పురోగతికి పరస్పర పూరక శక్తులుగా నిలుస్తాయని వివరించారు. అభివృద్ధి హైదరాబాద్ చుట్టూ గీసుకున్న సరిహద్దుల్లో ఆగిపోకూడదు. అది ప్రతి జిల్లాకు చేరాలి... ప్రతి పట్టణాన్ని తాకాలి... ప్రతి గ్రామంలో కనిపించాలి... ప్రతి తెలంగాణ కుటుంబం జీవితంలో మార్పుగా ప్రతిఫలించాలి' అని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఆర్థికాభివృద్ధికి నిజమైన అర్థం రావాలంటే అవకాశాలు కొద్ది ప్రాంతాలకు, కొద్ది వర్గాలకు పరిమితం కాకుండా రాష్ట్రం నలుమలలా విస్తరించాలన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సమాచార సాంకేతికత, కృత్రిమ మేధ, ఔషధ తయారీ, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు అంతర్జాతీయ కేంద్రంగా తనదైన ముద్ర వేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ బలమైన పునాదిపై సెవికండక్టర్లు, డేటా సెంటర్లు, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం, ఎలక్ట్రిక్ మొబిలిటీ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో అపారమైన పెట్టుబడి అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాపార సంస్థలు తెలంగాణను కేవలం మార్కెట్‌గా కాకుండా పరిశోధన, ఆవిష్కరణ, ఉత్పత్తి, ప్రపంచ మార్కెట్లకు విస్తరణకు వ్యూహాత్మక కేంద్రంగా చూడాలని కోరారు. తాను నిర్వహిస్తున్న నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖల పరిధిని ప్రస్తావిస్తూ నీరు?వ్యవసాయం?ఆహార భద్రత?పరిశ్రమల మధ్య ఏర్పడుతున్న అనుసంధానం భవిష్యత్ పెట్టుబడులకు మరో విశాలమైన ద్వారం తెరుస్తోందని ఉత్తమ్ చెప్పారు. సాగునీటి నిర్వహణను మరింత శాస్త్రీయంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఉపగ్రహ చిత్రాలు, కృత్రిమ మేధ, డ్రోన్లు, సెన్సర్లు, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే రంగాల్లో పెట్టుబడులను తెలంగాణ స్వాగతిస్తోందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం నీటి ప్రతి చుక్కను మరింత విలువైనదిగా మార్చగలదని, రైతుకు మరింత భరోసా కల్పించగలదని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులను కేవలం ముడిసరుకుగా బయటకు పంపే పరిస్థితి నుంచి రాష్ట్రంలోనే శుద్ధి చేసి, విలువ జోడించి, బ్రాండ్‌గా తీర్చిదిద్ది, ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేసే స్థాయికి తీసుకెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు. అందుకోసం ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ చైన్లు, గిడ్డంగులు, వ్యవసాయ లాజిస్టిక్స్, ప్యాకేజింగ్, ఎగుమతుల రంగాల్లో భారీ పెట్టుబడులకు అవకాశం ఉందన్నారు. వ్యవసాయానికి పరిశ్రమను అనుసంధానించడం ద్వారా రైతుకు మెరుగైన ధర లభించడంతోపాటు గ్రావిణ యువతకు వారి ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని చెప్పారు. పెట్టుబడిదారులు హైదరాబాద్‌ను దాటి తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలు, అభివృద్ధి కేంద్రాల వైపు కూడా దృష్టి సారించాలని ఉత్తమ్ కోరారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి నగరాలు భవిష్యత్ పారిశ్రామిక, సేవా, లాజిస్టిక్స్, ఆహార శుద్ధి కేంద్రాలుగా ఎదగగల అపార సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. పెట్టుబడులు జిల్లాలకు విస్తరించినప్పుడే స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని, ప్రాంతీయ అసమానతలు తగ్గుతాయని, అభివృద్ధి నిజమైన అర్థంలో ప్రజాస్వామ్యీకరణ చెందుతుందని పేర్కొన్నారు. స్టార్టప్‌లు, గ్రావిణ ఆవిష్కర్తలను ప్రోత్సహిస్తున్న డాక్టర్ జె.ఎ. చౌదరి, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ కృషిని మంత్రి అభినందించారు. వ్యాపార విజయాన్ని కేవలం ఆదాయం, లాభాలు, కంపెనీల విలువలతో కొలిచే కాలాన్ని దాటి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదు

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘ సవిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరి ష్కారంలో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చే శారు. రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరి ష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడు తోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రా మాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆ త్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందు తున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉ న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం త మ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్దిదా రులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. ల బ్దిదారుల సంతోషంలో భాగస్వామ్యం కావడం తన కు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ, నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచిం చారు. అనంతరం ఐడీఓసీని ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మం జూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్య పను లను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్దిదారులకు మంత్రి పొంగులేటి చేతుల విదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మంది లబ్దిదారులకు ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అయ్యే వరకు విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో పేదలకు తగిన స్థాయిలో ఇళ్లు నిర్మించలేదని విమర్శించిన మంత్రి, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్దిదారులకు అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, హౌసింగ్ శాఖ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన ఏడంతస్తుల భవనం

హైదరాబాద్, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య):

గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు.ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆరఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ఎ'లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ఎ'లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం.

### అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం

అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతిచెందారని రంగనాథ్ తెలిపారు. బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి కొంతమంది ఫిర్యాదు చేశారని వెల్లడించారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తుల బిల్డింగ్‌ను నిర్మిస్తున్నారని వివరించారు. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోందని రంగనాథ్ అన్నారు.

## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

హైదరాబాద్ ఆగస్టు 22 వార్తా వేదిక సూర్య

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జీవో నం.97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ శనివారం హాజరై విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని GO నం.97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, నాణ్యమైన విద్య అందించడం, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. పిపిపి యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడంపై విద్యార్థుల్లో ఆందోళన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పి పి పి యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై అనేక అనుమానాలు, ఆందోళనలు నెలకొన్నాయని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమలైతే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రస్తుత ప్రభుత్వ స్వరూపం, గుర్తింపు విషయంలో మార్పులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా విద్యా ఖర్చులు పెరిగి మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ఏఐసిటి ఈఆమోదంతో కొనసాగుతున్న డిప్లొమా విద్యా విధానం, సిలబస్, పరీక్షలు, సర్టిఫికెట్ల గుర్తింపుపై ఎలాంటి ప్రభావం ఉంటుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. సంస్థాగత, పరిపాలనా వ్యవస్థలో మార్పుల కారణంగా డిప్లొమా అర్హతకు ఉన్న గుర్తింపు, భవిష్యత్తు విలువపై అనిశ్చితి ఏర్పడే అవకాశం ఉందని, దాని ప్రభావం విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై పడకుండా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల భూములు, భవనాలు, ప్రయోగశాలలు, పరికరాలు ఇతర సంస్థలకు బదలాయించే పరిస్థితి రాకుండా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. ఇప్పటికే డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు వారి కోర్సులు, పరీక్షలు, సర్టిఫికెట్లు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డా. బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదని, ప్రభుత్వ భూములు, ఆస్తులను విచ్చలవిడిగా విక్రయించడం కంటే వాటిని సమర్థవంతంగా వినియోగించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంతో పాటు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం

విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారిపై పోలీసులు గొంతులు పట్టుకుని నలపడం, తన్నడం, కొట్టడం, లాఠీచార్జ్ చేయడం వంటి దౌర్జన్యాలకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని డా. బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించడం, తమ భవిష్యత్తు కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. అలాంటి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం, వారిపై దౌర్జన్యానికి పాల్పడటం సరైన విధానం కాదన్నారు.

### సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, GO నం.97ను పునఃసమీక్షించి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, యువతతో కలిసి మిలియన్ మార్చ్ తరహాలో ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించే స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డా. బూర నర్సయ్య గౌడ్ హెచ్చరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రస్తుత స్వరూపాన్ని కాపాడడంతో పాటు, విద్యార్థుల డిప్లొమా గుర్తింపు, AICTE అనుమతులు, ECET లేటరల్ ఎంట్రీ, ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



# రంగారెడ్డి



## అడ్డగుట్టలో కన్నుల పండువగా ఫలహార బండి ఊరేగింపు

సికింద్రాబాద్, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య)

బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని అడ్డగుట్ట డివిజన్ బండి చిలువేరు చింటూ ఆధ్వర్యంలో ఘనంగా ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ పలువురు సంఘ నేతలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెండెం మనోహర్, బింగి నరసింహ, మంద ఈశ్వర్, చింతకింది మల్లేష్ ,ఎప్పరపెల్లి శ్రీనివాసు, అనగంటి తిరుపతి, పున్న ఎల్లయ్య, బొడ్డు సంతోష్, కారంపురి గణేష్, చింతగింది సాయి కిరణ్, ఆమంచ రామకృష్ణ, ఆడెపు శ్రీరాములు, వల్లపు కృష్ణమూర్తి, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, తౌటం సతీష్, కర్నాటి ఆనంద్, తిరుమల రవి, కరుణాకర్, శ్రీకాంత్ వల్లపు, నరసింహ,తిరుమల, సంతోష్ , ఆమంచ వెంకటరమణ, కేతం రవి, తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో ఎస్ఓటీ, పోలీసుల సంయుక్త తనిఖీలు

### 22 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం...అదుపులోకి నలుగురు నిందితులులి

కూకట్ పల్లి, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య) :



మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఎస్ఓటీ కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుబడ్డాయి. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహదేవపురం ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో జగద్గిరిగుట్టకు చెందిన ముగ్గురు పురుషులు, మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన ఓ మహిళ కలిపి మొత్తం నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి చాక్లెట్లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఈ అక్రమ రవాణా వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు కొనసాగిస్తున్నారు.

**మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఎస్ఓటీ కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట పోలీసులు సమన్వయంతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో 22 కిలోల గంజాయి చాక్లెట్లు పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## మణికొండ--ఓయూ కాలనీ రోడ్డు విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలి

రాజేంద్రనగర్, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :




మణికొండ--ఓయూ కాలనీ రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపాలని, రహదారి విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలని మణికొండ ప్రజా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. శనివారం ప్రజా ఐక్య వేదిక కన్వీనర్ సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో మణికొండ, పరిసర కాలనీల ప్రజలు మర్రిచెట్టు వద్ద సమావేశమై ఓయూ కాలనీ వరకు వాక్‌థాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మర్రిచెట్టు--ఓయూ కాలనీ రహదారిపై సాధారణ సమయాల్లోనే తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఉంటోందని, పీక్ అవర్స్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారు తోందన్నారు. వాహనదారులు, పాదచారులు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సైతం సులభంగా వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.

రహదారి విస్తరణతో పాటు రహదారికి, పాదచారుల మార్గాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించాలని కోరారు. శివపురి నుంచి చిత్రపురి వరకు జనచైతన్య కాలనీ మీదుగా ప్రత్యామ్నాయ రహదారిని నిర్మిస్తే ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ఇదే రహదారిలో ఉన్న రవాణా శాఖ కార్యాలయాన్ని ప్రత్యామ్నాయ ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేశారు. ప్రజా పన్నుల ద్వారా దాదాపు రూ.10 కోట్లతో నిర్మించిన ట్రైల్స్ రోడ్ నంబర్ 10, పంచవటి కాలనీ బాక్స్ డ్రెయిన్ కమ్ రహదారిని వెంటనే ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. చట్టపరంగా వినియోగించదగిన సెట్బ్యాక్‌లను రహదారి విస్తరణకు మాత్రమే వినియోగించాలని, వాటిని వాణిజ్య పార్కింగ్ స్థలాలుగా ఉపయోగించరాదని స్పష్టం చేశారు. డిమాండ్లన్నింటిపై కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, సంబంధిత అధికారులను బాధ్యులుగా నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, అవసరమైతే రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. సమస్య పరిష్కారం కోసం త్వరలో ప్రత్యేక కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రజా ఐక్య వేదిక ప్రతినిధులు తెలిపారు.

## పద్మశాలి సమాజ సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలి



### జాతీయ చేనేత అధ్యక్షులు - డాక్టర్ చిక్క దేవదాసు

### పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్ ఆగస్టు 22(వార్త వేదిక సూర్య)

పద్మశాలి సమాజ సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని జాతీయ చేనేత అధ్యక్షులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు, మంద జగన్ తెలిపారు. సంజీవపురం పద్మశాలి సంఘం 53వ వార్షికోత్సవ కార్యక్రమంలో లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. పద్మశాలి సంఘం 53 సంవత్సరాలుగా సమాజ అభివృద్ధికి, ఐక్యతకు, సంక్షేమానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పద్మశాలి సమాజంలోని సమస్యల పరిష్కారానికి, చేనేత వర్గాల అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, సంఘం అధ్యక్షులు హనుమాన్ల బాలరాజు, ఉపాధ్యక్షులు నారా నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి తాటికొండ చంద్రశేఖర్, కోశాధికారి ఎస్. చక్రధర్, కార్యదర్శులు వనమల శ్రీనివాస్, చీరుపల్లి శ్రీకాంత్, భస శివకుమార్, నారా నర్సింగ్ రావు, రాపోలు కుమారస్వామి, జక్క శ్రీహరి బాబు, భోగ సంజీవ్ కుమార్, వనం శ్రీనివాస్, గబ్బెట రాజు, ఒగ్గు శ్రీధర్, ఆమంచ రామకృష్ణ, కరుణాకర్, ఆనంద్, తిరుమల రవి, తవటం సతీష్, దిండిగల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 22 :

మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా చిరంజీవి అభిమాన సంఘం, మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెగా యూత్ ఫోర్స్ ప్రతినిధులు టి.వి.వి. సత్యనారాయణ, విష్ణు తదితరులు హాజరయ్యారు. ఉమ్మడి మెదక్ జిల్లా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు కేకే లడ్డు ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి జన్మదిన వేడుకల్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు, మెగా యూత్ ఫోర్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. చిరంజీవి అభిమానులు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా సామాజిక సేవా స్ఫూర్తిని చాటారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు చిరంజీవి అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో అభిమాన సంఘం, మెగా యూత్ ఫోర్స్ సభ్యులు అందించిన సహకారాన్ని నిర్వాహకులు అభినందించారు. రక్తదాన శిబిరం నిర్వహణకు సహకరించిన బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి రాజు, ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తదితరులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. చిరంజీవి జన్మదినాన్ని



పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లోనూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. సంగారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు కేకే లడ్డు, ఉపాధ్యక్షుడు సందీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, కార్యదర్శి మహేష్, ముఖ్య సలహాదారులు నవాజ్, మహేందర్, సుమన్ కోశాతి తదితరులతో పాటు కృష్ణ, వేణు, రాజు, నరసింహులు, సుధాకర్, నరేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒక్క ఫోటో వేయి పదాల భావాన్ని తెలియజేస్తుంది





### - డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్

### - సంగారెడ్డిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి,వార్త వేదిక సూర్య ఆగస్టు 22:

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో ఫోటో జర్నలిస్ట్ ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతిథులు ఫోటో జర్నలిస్టులందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఒక ఫోటోను చూడగానే దానికి సంబంధించిన జ్ఞాపకాలు మనసులో మెదులుతాయని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నో ఛాయాచిత్రాలను ఎండనక, వాననక నిరంతరం వృత్తి పట్ల అంకితభావంతో ఫోటో జర్నలిస్టులు చిత్రీకరిస్తున్నారని, సమాజ సేవలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఫోటో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, తనకు ఫోటోగ్రఫీ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. చిన్నతనంలో రీల్ కెమెరాలతో ఫోటోలు తీసి, అనంతరం ఫోటో ల్యాబ్‌కు వెళ్లి వాటిని ప్రింట్ చేయించుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. జీవితంలో కొన్ని ఛాయాచిత్రాలు ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని, అవి మరింత స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు.

ఒకే ఫోటోను ఒక్కొక్కరు ఒక్కో విధంగా అర్థం చేసుకుంటారని, ఒక్క ఛాయాచిత్రం ద్వారా ప్రజల్లోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ కదలిక తీసుకురాగల సందర్భాలు ఎన్నో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. నేటి కాలంలో వార్తాపత్రికల్లో ఫోటోకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక వార్తను చదివే ముందు చాలామంది ముందుగా ఫోటోను చూసి ఆ వార్త ప్రాధాన్యతను అంచనా వేస్తున్నారని అన్నారు. అనేక భావాలు, విషయాలను ఒక్క ఛాయాచిత్రం ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు.ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన విధంగా ఫోటోలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఫోటో జర్నలిస్టులు ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి అంశాలను కూడా తమ కెమెరాల్లో బంధించాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని ఛాయాచిత్రాల ద్వారా అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లోని ఫోటోలను చూస్తుంటే గతంలో జరిగిన అనేక సంఘటనలు కళ్లముందు ఫ్లాష్‌బ్యాక్‌లా కనిపించాయని అన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన ఫోటోలు ప్రదర్శనలో ఉన్నాయని, వెయ్యి పదాలు చెప్పలేని విషయాన్ని ఒక్క ఫోటో ఎంతో సులభంగా అర్థమయ్యేలా చెబుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను కొనసాగించాలని సూచించారు.

అనంతరం అతిథుల చేతుల మీదుగా ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను అతిథులు, జర్నలిస్టులు, విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, కౌన్సిలర్ జగన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, టి జి ఓ జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్,జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్, కార్యదర్శి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ మురళీ, ఫోటో జర్నలిస్టులు పవన్, సాయి చంద్, కృష్ణ, సతీష్, సంతోష్, కృష్ణ, హరి, రాజ్ కుమార్, చిరంజీవి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మూసాపేట్ హెచ్.పి రోడ్డు భూములను 22-ఏ నుండి తొలగించాలి

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి వినతిపత్రం

కూకట్ పల్లి, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య):

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) ప్రాంతంలోని తమ భూములను 22-ఏ (నిషేధిత



జాబితా) నుండి తొలగించాలని కోరుతూ మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నివాసితులు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మూసాపేట్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) లో అనేక సంవత్సరాల క్రితం పట్టా భూములు కొనుగోలు చేసి నివాసం ఏర్పాటు చేసుకున్న ఇళ్లను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ రుణాలు, నిర్మాణ అనుమతులు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూములకు సంబంధించిన అన్ని రకాల హక్కు పత్రాలు స్థానికుల వద్ద ఉన్నాయని, వీటిని పరిశీలించి తక్షణమే 22-ఏ నుండి తొలగించేలా సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూము జగదీష్, తూము మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆంజనేయులు ,రాకేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలి

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య)

ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ స్ట్రీట్ నంబర్ 14లో మౌలిక వసతులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విద్యుత్ వైర్లను సరిచేయడం, వీధి దీపాల సమస్యను పరిష్కరించడం, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, చెట్ల కొమ్మలను తొలగించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టి త్వరలో పనులు పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.

## శంషాబాద్‌లో యువకుడు అదృశ్యం

రాజేంద్రనగర్, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :



బెంగళూరుకు చెందిన 29 ఏళ్ల కార్తిక్ జె., తండ్రి జయరామ్, శంషాబాద్‌లోని మహానగర్ కాలనీలో ఓ గదిలో ఉంటున్నాడు. ఈ నెల 17వ తేదీ ఉదయం గది నుంచి బయటకు వెళ్లిన కార్తిక్ తిరిగి రాలేదు. ఆయన బయటకు వెళ్లిన అనంతరం మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అప్పటి నుంచి కార్తిక్ ఆచూకీ తెలియక పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై శంషాబాద్ పోలీసులు అదృశ్యమైన వ్యక్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కార్తిక్ ఆచూకీ కోసం పోలీసులు వివిధ కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

### ఉమా మహేశ్వరి రెడ్డి నివాసంలో ఘనంగా పూజలు

### - మహిళలకు పసుపు, బొట్టు అందజేత

### - వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి: ఉమా మహేశ్వరి రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :



శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని బీజేపీ సీనియర్ నాయకురాలు ఉమా మహేశ్వరి రెడ్డి శుక్రవారం తన నివాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి భక్తిపూర్వకంగా పూజలు చేశారు.

ఈ సందర్భంగా మహిళలకు పసుపు, బొట్టు అందజేసి వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతం నిర్వహించడం వల్ల కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలుగుతాయని ఆమె తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## పాత విగ్రహాలు, చిత్రపటాల గౌరవప్రద సేకరణకు ప్రత్యేక కార్యక్రమం

రాజేంద్రనగర్, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :

పాతబడిన, దెబ్బతిన్న లేదా వినియోగంలో లేని దేవతా విగ్రహాలు, చిత్రపటాలను గౌరవప్రదంగా సేకరించి పర్యావరణహితంగా రీసైక్లింగ్ చేసే ప్రత్యేక కార్యక్రమాన్ని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్, తుల్జారాం భగ్ దేవాలయ నిర్వాహకుల సహకారంతో చేపట్టనున్నారు. తుల్జారాం భగ్ దేవాలయ ప్రాంగణంలో ఈ ప్రత్యేక సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత, విరిగిపోయిన లేదా వినియోగంలో లేని దేవతా విగ్రహాలు, చిత్రపటాలను రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో లేదా నీటి వనరుల్లో పడేయకుండా కార్యక్రమంలో అప్పగించాలని అధికారులు సూచించారు. పవిత్రమైన ఆధ్యాత్మిక వస్తువులను గౌరవప్రదంగా తొలగించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, రహదారులు, చెరువులు తదితర నీటి వనరుల్లో విగ్రహాలు, చిత్రపటాలను వదిలివేయడం వల్ల కలిగే అపరిశుభ్రతను నివారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాత దేవతా విగ్రహాలు, చిత్రపటాలను గౌరవప్రదంగా అప్పగించి పరిశుభ్రమైన, పర్యావరణహిత వాతావరణం కోసం సహకరించాలని అధికారులు కోరారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 95
ఆదివారం
23 ఆగస్టు 2026

### గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై రాజేంద్రనగర్ జోన్‌లో

# అధికారుల విస్తృత పర్యటన

**- నిమజ్జనోత్సవాలకు రూ.10 కోట్లు.. సివిల్ పనులకు మరో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు**





**రాజేంద్రనగర్, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :** రానున్న వినాయక చవితి, గణేష్ నిమజ్జనోత్సవాలను దృష్టిలో ఉంచుకుని రాజేంద్రనగర్ జోన్‌లో అధికారులు విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఈ నరేందర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్లు బి. సురేందర్ రెడ్డి, పాపయ్య, ఇతర అధికారులు బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా మీదుగా ఇంజన్‌బౌలి వరకు గణేష్ శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాన్ని పరిశీలించారు. శోభాయాత్రకు ఆటంకం కలగకుండా రహదారులపై ఉన్న చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు తదితర అంశాలను పరిశీలించి ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం రాజన్న బావి, పల్లె చెరువు, రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ సమీపంలోని పత్తికుంట (హనుమాన్ సాగర్), కిస్మత్‌పూర్ మూసీ, పీరం చెరువు ప్రాంతాలను సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

**నిమజ్జనోత్సవాలకు రూ.10 కోట్లతో ఏర్పాట్లు :**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో సెప్టెంబర్ 14 నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి, నిమజ్జనో త్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూ.10 కోట్లతో వివిధ అభివృద్ధి, సౌకర్యాల పనులు చేపట్టనున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, విద్యుత్ దీపాలు, ప్రత్యేక పారిశుధ్య ఏర్పాట్లు, గుర్రపు డెక్క తొలగింపు, రహదారుల అభివృద్ధి తదితర పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. నిమజ్జనం పూర్తయిన వెంటనే చెత్త, వ్యర్థాలను తొలగించేలా ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపడతామని తెలిపారు. నిమజ్జన ఊరేగింపు సాగే ప్రధాన రహదారులతో పాటు బస్తీలు, కాలనీల్లో రహదారుల అభివృద్ధి కోసం మరో రూ.10 కోట్ల పనులకు అనుమతులు తీసుకున్నట్లు వెల్లడించారు.

**నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు :**

రాజన్న బావిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి నిమజ్జనానికి అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పల్లె చెరువు వద్ద క్రేన్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, గుర్రపు డెక్క తొలగింపు, ఊరేగింపునకు రహదారిని అనుకూలంగా మార్చడం వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.


హనుమాన్ నగర్ సమీపంలోని పత్తికుంటలో వేల సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యే అవకాశం ఉన్నందున భారీ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్రేన్లతో పాటు విద్యుత్ దీపాలు, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు :**

మీరాలం చెరువు, బాలాపూర్ చెరువు, శివరాంపల్లి శిలాన్ చెరువు, పల్లె చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించే పనులు కొనసాగుతున్నాయని జోనల్ కమిషనర్ తెలిపారు. నిమజ్జనోత్సవాలకు ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈఈ వెంకట శేషయ్య, డిప్యూటీ కమిషనర్లు బి. సురేందర్ రెడ్డి, పాపయ్యతో పాటు ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాలకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## పెరిక కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మాజీ అధ్యక్షులు - సోమసాని రమేష్**

**సికింద్రాబాద్, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య)** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో పెరిక కుల సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించబోయే పెరిక కుల యాత్రికుల వసతి గృహం, అన్నదాన సత్రం నిర్మాణానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు, పెరిక కులాభిమాని శ్రీ సోమసాని రమేష్ తన వంతు సహాయంగా రూ.1,00,116 విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు విరాళానికి సంబంధించిన చెక్కును ట్రస్ట్ ప్రతినిధులకు అందజేసి సేవా కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సోమసాని రమేష్ మాట్లాడుతూ..పెరిక కుల సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, కుల ఐక్యతతో పాటు సేవా భావాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు ఆరే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దిడ్డి బాలయ్య, ట్రెజరర్ కోట నరసింహ, మాడిశెట్టి శ్రీధర్, కానుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతి

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 22 (వార్తా వేదిక సూర్య )**





రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి 157 వ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల రెడ్డి హాస్టల్ వద్ద ఆయన విగ్రహానికి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి సమాజ అభ్యున్నతికి, విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని విద్య, సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగాలని అన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ స్మరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు వీరవోలు గోపాల్ రెడ్డి, కార్యదర్శి ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వల్లపు రెడ్డి కోటిరెడ్డి, యాపాల సత్యనారాయణ రెడ్డి, కర్నాటి కరుణాకర్ రెడ్డి, యారాల ప్రభాకర్ రెడ్డి, పుట్ట కృష్ణ సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గోలి అమరేందర్ రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, మా రెడ్డి అంజిరెడ్డి, అలుగుబెల్లి సురేందర్ రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## పాత విగ్రహాలు, చిత్రపటాల గౌరవప్రద సేకరణకు ప్రత్యేక కార్యక్రమం

**రాజేంద్రనగర్, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :** పాతబడిన, దెబ్బతిన్న లేదా వినియోగంలో లేని దేవతా విగ్రహాలు, చిత్రపటాలను గౌరవప్రదంగా సేకరించి పర్యావరణహితంగా రీసైక్లింగ్ చేసే ప్రత్యేక కార్యక్రమాన్ని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్, తుల్జారాం భగ్ దేవాలయ నిర్వాహకుల సహకారంతో చేపట్టనున్నారు. తుల్జారాం భగ్ దేవాలయ ప్రాంగణంలో ఈ ప్రత్యేక సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత, విరిగిపోయిన లేదా వినియోగంలో లేని దేవతా విగ్రహాలు, చిత్రపటాలను రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో లేదా నీటి వనరుల్లో పడేయకుండా కార్యక్రమంలో అప్పగించాలని అధికారులు సూచించారు. పవిత్రమైన ఆధ్యాత్మిక వస్తువులను గౌరవప్రదంగా తొలగించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, రహదారులు, చెరువులు తదితర నీటి వనరుల్లో విగ్రహాలు, చిత్రపటాలను వదిలివేయడం వల్ల కలిగే అపరిశుభ్రతను నివారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాత దేవతా విగ్రహాలు, చిత్రపటాలను గౌరవప్రదంగా అప్పగించి పరిశుభ్రమైన, పర్యావరణహిత వాతావరణం కోసం సహకరించాలని అధికారులు కోరారు.

## డిప్యూటీ సీఎం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 22 (వార్తా వేదిక సూర్య )**





ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇండియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జాతీయస్థాయి మీడియా ఎడిటర్ల చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ అవార్డును స్వీకరించారు.

## న్యాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సత్వర న్యాయం అందించాలి





**జిల్లా జడ్జి పి. వసంత్**

**పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం..కోర్టు శిక్షల శాతం పెంపే లక్ష్యంగా న్యాయ, పోలీసు శాఖల సమన్వయ సమావేశం**

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 22 (వార్తా వేదిక సూర్య )** నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను సత్వరంగా పరిష్కరించడం, నేరస్థులకు శిక్షలు పడే విధంగా పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించడం, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను వేగవంతం చేయడం, కోర్టు శిక్షల శాతాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా జిల్లా న్యాయశాఖ, జిల్లా పరిపాలన, పోలీసు శాఖల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. శనివారం నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా జడ్జి పి. వసంత్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రైమ్ కేసులు, ప్రాక్టికల్ కేసులు, అండర్ ట్రయల్ కేసులు, పరారీ నిందితుల కేసులు, ఎన్‌బీడబ్ల్యూ కేసులు తదితర కేసులపై సమగ్రంగా సమీక్షించారు. కేసుల దర్యాప్తు పురోగతి, కోర్టుల్లో విచారణలో ఉన్న కేసుల పరిస్థితి, నిందితుల హాజరు, ఎన్‌బీడబ్ల్యూ అమలు, సాక్షుల హాజరు, కేసు డైరీలు, చార్జ్‌షీట్లు, కోర్టు విచారణకు అవసరమైన ఆధారాల సమర్పణ తదితర అంశాలపై అధికారులు వివరాలు అందించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ప్రతి కేసుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, కేసుల దర్యాప్తు ప్రారంభ దశ నుంచే పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయశాఖ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కోర్టుల్లో కేసుల విచారణ వేగవంతమయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోర్టుల్లో కేసుల విచారణ సందర్భంగా తలెత్తుతున్న సాంకేతిక, న్యాయపరమైన, పరిపాలనా సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పరిష్కరించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఎన్‌బీడబ్ల్యూ కేసుల్లో పరారీ నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అండర్ ట్రయల్ కేసుల విచారణలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ఇటీవల సంచలనం సృష్టించిన కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపా రెడ్డి హత్య కేసును జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా దర్యాప్తు చేసి, నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయడంపై జిల్లా జడ్జి పి. వసంత్ పోలీసులను అభినందించారు. సుమారు 40 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాల సహాయంతో కేసును ఛేదించిన పోలీసుల పనితీరును ఆయన ప్రశంసించారు. గతంలో మహబూబాబాద్ జిల్లాలో కూడా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కీలక కేసులను సమర్థవంతంగా ఛేదించడంలో మంచి ఫలితాలు సాధించారని జిల్లా జడ్జి పేర్కొన్నారు.

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, న్యాయ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా జడ్జి పి. వసంత్ సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ జడ్జి కే. కవిత, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, డీఎస్పీలు, సీఐలు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులు, న్యాయశాఖ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చందనపల్లి చెత్త డంపింగ్ యార్డ్ పొగతో ప్రజల బతుకులు ఆగం



**పచ్చని పల్లెలు.. నేడు చెత్త డంపింగ్ యార్డ్ మంటల్లో కాలి బూడిదితున్నాయి..**

**చెత్త పాలన పై జనాగ్రహం..**



**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 22 (వార్తా వేదిక సూర్య )** పల్లెటూరు అంటే స్వచ్ఛమైన గాలి, పచ్చని పంట చేలు, పక్షుల తీయని రాగాలు గుర్తుకోస్తాయి..కానీ చందన పల్లి చెత్త డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న గ్రామాలు విషపు గాలులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, శ్వాస కోశ వ్యాధులకు, అకాల మరణాలకు చిరునామాలు గా మారాయి. సమీప గ్రామాల్లోని ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. నల్లగొండ నుంచి ప్రతి రోజు వందల ట్రాక్టర్ల లో టన్నుల కొద్ది చెత్త ను తీసుకువచ్చి తగలపెడుతున్నారు. దీంతో ఖాజీ రామారం, అల్లిగూడెం, ఎస్.టి కాలనీ,చందనపల్లి గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పాటు ఈ చెత్త డంపింగ్ యార్డు ఎన్. హెచ్ 65 కి పక్కనే ఉంది. ఈ రహదారి పై ప్రయాణిస్తున్న వాహనదారులు చెత్త డంపింగ్ యార్డ్ లోనుంచి వెలువడుతున్న పొగ తో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడం తో రోడ్డు ప్రమాదాలు జరిగి నిత్యం వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. చెత్త డంపింగ్ యార్డు లో పేరుకు పోయిన ఆహారం కోసం కుక్కలు చెత్త డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న రహదారి పై గుంపులుగా సంచరిస్తున్నాయి. దీంతో కుక్కల ను డీ కొని అనేక మంది వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. చెత్త డంపింగ్ యార్డ్ పక్కనే ఆరు వందల గ్రామాలకు త్రాగు నీరు పంపిణీ చేస్తున్న ఉదయ సముద్రం రిజర్వాయర్ ఉంది. ఈ కుక్కలు చెత్త, వ్యర్థాలను తీసుకెళ్ళి ఆ చెరువులు లో పడేస్తున్నాయి. చెత్త డంపింగ్ యార్డ్ పక్కనే సమీప గ్రామాలకు సాగు నీరు పంపిణీ చేసే కాలువ ఉంది. ఎన్. హెచ్ 65 రహదారి పై ప్రయాణిస్తున్న వాహనదారులు పొగ వ్యాపించడం తో దారి కనిపించక రహదారి పక్కన ఉన్న ఆ కాలువ లో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. వెంటనే చందన పల్లి చెత్త డంపింగ్ యార్డ్ ను అక్కడ నుంచి తరలించి ప్రజల ప్రాణాలు కాపాడాలని జనాలు కోరుతున్నారు.



# నాగర్‌కర్నూల్

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి,విద్యలో

# జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిపాలి

### విద్యార్థుల నమోదు శాతం పెంచాలి

### కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :




నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యాశాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రాధానోపాధ్యాయులు హాజరయ్యారు. మండలాల వారీగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పరిస్థితి, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయి, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు తీరు, పీజీఐలో పాఠశాలల పనితీరు, విద్యార్థులకు అందుతున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం మరింత పెంచేందుకు మండల స్థాయి అధికారులు, పర్యవేక్షణ బృందాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఇప్పటికే పాఠశాలలో చేరిన విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

విద్యార్థుల నమోదు విషయంలో పాఠశాలల వారీగా పరిస్థితిని పరిశీలించి, తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను గుర్తించాలని అన్నారు.

ఆయా ప్రాంతాల్లో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్య, మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలు అలవడేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేయాలని, తెలుగు , గణితము, ఇతర సబ్జెక్టుల్లో ఆశించిన స్థాయిలో విద్యా ప్రమాణాలు సాధించలేకపోతున్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించాలని, ప్రత్యేకించి డి-గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని అన్నారు.

ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని వ్యక్తిగతంగా గుర్తించి, వారి సామర్థ్యానికి అనుగుణంగా బోధనా విధానాలను రూపొందించాలని, విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ, వెనుకబడిన విద్యార్థులు మెరుగైన స్థాయికి చేరుకునేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో జిల్లాకు మెరుగైన స్థానం సాధించేలా ప్రతి పాఠశాల ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన ఫలితాలతో పాటు హాజరు, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం, మౌలిక వసతులు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా దృష్టి పెట్టాలని అన్నారు.

ప్రతి పాఠశాల తన పనితీరును స్వయంగా సమీక్షించుకోవాలని, లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలలో భవితా కేంద్రాల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాల గల పిల్లలకు చేయూత పింఛన్ అందించేలా ఈనెల 31వ తేదీల్లోగా ఆ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సదరం సర్టిఫికెట్ జారీకి ప్రత్యేక సర్టిఫికెట్ జారీ చేసి ఆ విద్యార్థులకు అందరికీ పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎస్టీ విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ విద్యా దీవెన పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఉపకార వేతనాలు అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఉపకార వేతనాలకు అర్హత ఉన్న విద్యార్థులను గుర్తించడంతో పాటు, వారి దరఖాస్తు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అర్హత ఉన్న ఒక్క విద్యార్థి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకానికి దూరం కాకుండా పాఠశాల స్థాయిలోనే అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలు కేవలం విద్యను అందించే కేంద్రాలుగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే వేదికలుగా నిలవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేలా బోధన సాగాలని సూచించారు.

ప్రభుత్వం విద్యారంగానికి అందిస్తున్న వనరులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు మెరుగైన విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు. పాఠశాలల పనితీరు, విద్యార్థుల అభ్యసన స్థాయి, నమోదు శాతం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.

ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరును మండలాల వారీగా సమీక్షిస్తూ, వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థుల నమోదు నుంచి విద్యా ఫలితాల వరకు ప్రతి అంశంలో గణనీయమైన పురోగతి కనిపించేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్ , నూరుద్దీన్ ,మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత శాఖల వార్డెన్లు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శాంతి కమిటీ సభ్యులు యువతకు మార్గదర్శకులుగా నిలవాలి..

### మత సామరస్యం, ఐక్యతతో పండుగలను ప్రశాంతంగా నిర్వహించాలి: ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య ):



రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో మత సామరస్యం, సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయం కవాతు మైదానం హాల్‌లో ఆమె ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావంతో పండుగలను జరుపుకుంటూ జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పండుగలను కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

శాంతి కమిటీ సభ్యులు, మతపెద్దలు, సమాజ పెద్దలు, ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, ముఖ్యంగా యువతకు సరైన దిశానిర్దేశం చేస్తూ వారిలో సామాజిక బాధ్యత, మత సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని సూచించారు.

పండుగల సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టమ్‌లను నిబంధనలకు అనుగుణంగా పరిమితంగా వినియోగించాలని ఎస్పీ సూచించారు. అధిక శబ్దంతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

**ఫేక్ న్యూస్‌పై కఠిన చర్యలు..**

సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు, మత విద్వేషాలకు దారితీసే సమాచారాన్ని ప్రచారం చేయడం, నిర్ధారణ లేని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని వాస్తవమని నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు.

మత విద్వేషాలు, అపోహలు, ఉద్రిక్తతలకు కారణమయ్యే పోస్టులను వైరల్ చేసే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనుమానాస్పద సమాచారం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న వివిధ మతాల మతపెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు జిల్లాలో మత సామరస్యం, ఐక్యతను కాపాడేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. యువతకు సానుకూల దిశానిర్దేశం చేస్తామని పేర్కొన్నారు.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటుందని, పండుగల సందర్భంగా అవసరమైన భద్రతా చర్యలు చేపడతామని ఎస్పీ డి.జానకి తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఆర్‌ఐ కృష్ణయ్య, వీఎచ్‌పీ అధ్యక్షుడు యాదిరెడ్డి, ఎంఐఎం అధ్యక్షుడు హాదీ, జడ్చర్లకు చెందిన హిందూ, ముస్లిం మతపెద్దలు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రాములు యాదవ్, కార్పొరేటర్లు, శాంతి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రాల సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి..

### ఎస్‌డీఎఫ్ నిధులతో వినాయక ఆలయ ప్రహరీ గోడకు రూ.10 లక్షలు కేటాయింపు...

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 22(వార్త వేదిక సూర్య ):



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ శ్రీమతి గుమ్మల మమత శ్రీనివాస్ తెలిపారు.

నగరంలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించారు. ఈ అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని దేవాలయాలు, ఇతర ఆధ్యాత్మిక కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలతో పాటు నగరాభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, బుద్దారం సుధాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు వాణిశ్రీ ప్రశాంత్, రమేష్ రెడ్డి, మేగ్యా నాయక్, నాయకులు మైత్రి యాదయ్య, వర్ధ రవి, రమేష్ యాదవ్, రాఘవ, పీర్ మహ్మద్ సాధిక్, చంద్రమౌళి, తుప్పలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో మంత్రి జూపల్లి

### రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యంపై అధికారుల తీరుపై అసహనం

నాగర్ కర్నూల్ ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. వరుసగా మూడో రోజు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి ఒకవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూనే, మరోవైపు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.

**స్టేడియాల నిర్మాణానికి కసరత్తు**

కొల్లాపూర్ నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులు, యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో స్టేడియాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

ఇందులో భాగంగా శనివారం పెంట్లవెల్లిలో స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొల్లాపూర్ పట్టణంతో పాటు వీపనగండ్ల, పానగల్ మండలం కేతపల్లి గ్రామం, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో స్టేడియాల నిర్మాణానికి కసరత్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని, అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**మ్యూటేషన్లకు ఏళ్ల తరబడి తిప్పించుకోవడమేంటి**

అనంతరం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై అధికారులతో మంత్రి చర్చించారు. ప్రజలు, రైతులు తమ సమస్యలను మంత్రికి వివరించగా.. ఆయన ఓపికగా విని వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు.

ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై పలువురు రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మ్యూటేషన్ల కోసం దీర్ఘకాలంగా మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల సమస్యలపై మంత్రి జూపల్లి తీవ్రంగా స్పందించారు. ఏళ్ల తరబడి ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం సరికాదని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వస్తే సత్వరం పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

రెవెన్యూ సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జవాబుదారీతనంతో పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తన పర్యటనల ఉద్దేశమని మంత్రి తెలిపారు.

**ప్రజల ఆశీర్వాదమే బలం**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. 25 ఏళ్లకు పైగా రాజకీయాల్లో ఉన్నానని, ఏ రోజు ఎక్కడా అవినీతికి పాల్పడలేదని, ఇంచు భూమి కూడా కబ్జా చేయలేదని, ఏ పనికీ ఒక్క పైసా తీసుకోలేదని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తున్నానని, అందుకే ప్రజలు సుదీర్ఘకాలంగా తనను ఆశీర్వదిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత బాధ్యతగా పనిచేస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తన పర్యటనల ఉద్దేశమని తెలిపారు.



## నవాబుపేట--యన్మన్ గండ్ల రోడ్డు పనులు ప్రారంభం..

### బోనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రహదారి అభివృద్ధి పనులు..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య ):

ఈ నెల 26న జరగనున్న శ్రీశ్రీశ్రీ యన్మన్ గండ్ల చౌడమ్మ దేవత బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని నవాబుపేట--యన్మన్ గండ్ల రోడ్డు అభివృద్ధి పనులను నవాబుపేట సర్పంచ్ శ్రీమతి గీతారాణి ప్రారంభించారు. బోనాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఈ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతారాణి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు, భక్తులు రాకపోకలు సులభంగా సాగేందుకు రహదారి పనులను చేపట్టినట్లు తెలిపారు. చౌడమ్మ దేవత బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

రోడ్డు పనుల ప్రారంభ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ చైర్మన్,

మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల ఏఎంసీ,చైర్మన్ .వి.నరసింహా చారి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని సర్పంచ్ గీతారాణికి అభినందనలు తెలిపారు. బోనాల సందర్భంగా రహదారి అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# వృద్ధులకు చీరలు, పండ్ల పంపిణీ

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య ):

మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య కుమార్తె కీ.శే. విశ్వవాణి జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని వృద్ధాశ్రమంలో కోడ్గల్ యాదయ్య దంపతులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

విశ్వవాణి జ్ఞాపకార్థం వృద్ధులకు సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని అన్నారు.



## రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..

### మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య ):

జడ్చర్ల నియోజకవర్గం పెద్దగుట్ట వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి మంగళహారతులు స్వీకరించారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రావణ మాసంలో రంగనాయక స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయ పరిసరాలు భక్తుల కోలాహలంతో కళకళలాడాయి. అనంతరం శ్రీ రంగనాయక స్వామి దేవాలయ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 95
ఆదివారం
23 ఆగస్టు 2026



# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలు ప్రారంభం..

## రూ.32 లక్షల సీఎస్ఆర్ నిధులతో పరికరాల ఏర్పాటు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య ):

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విరోచి ల్యాబొరేటరీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.32 లక్షలతో ఏర్పాటు చేసిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రం, నాలుగు ఫోటోథెరపీ యంత్రాలు, సి-ఆర్మ్, డ్రిల్ మిషన్‌లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నూతన పరికరాలతో చిన్నారులు, గర్భిణీలు, ఆర్థోపెడిక్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సీఎస్ఆర్ నిధులు అందించిన విరోచి ల్యాబొరేటరీస్ యజమాని ప్రతాప్ రెడ్డిని అభినందించి సన్మానించారు.

ఆరోగ్యశ్రీ కింద ఆసుపత్రికి రూ.5.76 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఎస్టిమేషన్లు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో మౌలిక వసతులు, రోగుల సంక్షేమం, మానవ వనరుల అవసరాలపై సమీక్షించారు.

ప్రస్తుతం ఆసుపత్రికి రోజుకు సుమారు 2,000 మంది అవుట్‌పేషెంట్లు, 150 మంది ఇన్‌పేషెంట్లు వస్తున్నారని, రోజుకు 20--30 వరకు ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త ఆసుపత్రి ప్రారంభమయ్యే వరకు ప్రస్తుత వనరులను సమర్థవంతంగా వినియోగించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హెచ్‌డీసీ సభ్యులు, కార్పొరేటర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా వాలంటీర్ల వ్యవస్థ



## 35 మందితో విజయవంతమైన ప్రయోగం.. ప్రస్తుతం 100 మంది వాలంటీర్లతో విస్తరణ..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య ):

విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తన సొంత నిధులతో నిర్వహిస్తున్న శతశాతం కార్యక్రమం లో భాగంగా నూతనంగా నియమించిన విద్యా వాలంటీర్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల చదువు, ప్రవర్తన, హాజరు, హోంవర్క్, ఎదుర్కొంటున్న సమస్యలను విద్యా వాలంటీర్లు నిరంతరం పర్యవేక్షించి ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.

ఉపాధ్యాయులపై ఉన్న ఇతర బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు విద్యా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే సబ్జెక్టుపై అవగాహన, కాన్సెప్ట్‌పై పట్టు కల్పించేందుకు 3డీ యానిమేషన్లు, డిజిటల్ లెర్నింగ్, యానిమేటెడ్ పుస్తకాలు, డిజిటల్ బోర్డులు వంటి ఆధునిక పద్ధతులను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.

**35 మందితో ప్రారంభించి 100 మందికి విస్తరణ..**

విద్యా వాలంటీర్ల కార్యక్రమాన్ని తొలుత 35 మందితో నిర్వహించి మంచి ఫలితాలు సాధించామని ఎమ్మెల్యే తెలిపారు. ఆ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం 100 మంది విద్యా వాలంటీర్లతో కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ప్రారంభించిన ఈ మోడల్ భవిష్యత్తులో రాష్ట్ర, దేశస్థాయి ఆదర్శ కార్యక్రమంగా నిలవాలన్నదే లక్ష్యమన్నారు.

విద్యా వాలంటీర్లకు శిక్షణ అందిస్తున్న సబ్జెక్ట్ నిపుణులు, ఉపాధ్యాయుల సేవలను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామీణ ప్రాంత



విద్యార్థులకు మెరుగైన విద్య అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

**అద్భుతమైన కార్యక్రమం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా..**

జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యా వాలంటీర్ల కార్యక్రమం అద్భుతమైనదని, నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫలితాలు ఒక్కరోజులో సాధ్యం కావని, నిరంతర కృషితో సాధించిన ఫలితాలు గొప్ప మార్పుకు దారితీస్తాయని పేర్కొన్నారు.

ఒక గ్రామం నుంచి ప్రారంభమయ్యే విద్యా విప్లవం మండలం, జిల్లా, రాష్ట్రం, దేశ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళలను విద్యా వాలంటీర్లుగా నియమించడం ద్వారా విద్యా వ్యవస్థ మరింత పటిష్టంగా, సురక్షితంగా మారుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# నవాబుపేటలో రహదారి భద్రతపై అవగాహన..

## ఎస్సై వి నరేందర్ ..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య ):

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ లక్ష్యంగా నవాబుపేటలో రహదారి భద్రతపై పోలీసులు ఎస్సై వి నరేందర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు వివరించారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, డ్రంక్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్‌లను పాటించాలని సూచించారు.

మీ భద్రతే మా బాధ్యత.. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన..

## పోక్సో, సైబర్ క్రైమ్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, ర్యాగింగ్‌పై అవగాహన..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య):








యన్మన్‌గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వివిధ చట్టాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ‌నగర్ కోర్టు న్యాయమూర్తి మున్నవర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం తదితర అంశాలను వివరించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికలను వినియోగించే సమయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక సమస్యల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టవిరుద్ధమని, ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే వెంటనే అధ్యాపకులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

చట్టాలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు తమను తాము రక్షించుకోవడంతో పాటు సమాజంలో చట్టబద్ధత, బాధ్యతాయుత ప్రవర్తనపై ఇతరులకు కూడా అవగాహన కల్పించగలరని న్యాయమూర్తి పేర్కొన్నారు.

కార్యక్రమంలో నవాబుపేట ఎస్సై వి. నరేందర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయమూర్తి మున్నవర్ హుస్సేన్‌కు కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో ఒక్క గుడిసె ఉండకూడదు



## ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు..

## హన్వాడలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 22(వార్త వేదిక సూర్య ):

తెలంగాణ రాష్ట్రంలో ఇకపై ఎవరూ గుడిసెల్లో నివసించకూడదన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. హన్వాడ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరై వివిధ కారణాలతో నిర్మించుకోని వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ప్రొసీడింగ్స్ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం పేదలకు సొంత ఇళ్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. హన్వాడ మండలంలో జిల్లాలోనే అత్యధికంగా 1,200 ఇళ్లు మంజూరు చేశామని, ఆయా గ్రామాల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని



చెప్పారు. రాబోయే రెండు, మూడు నెలల్లో చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.

గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలను ప్రత్యేకంగా గుర్తించి వారికి కూడా ఇళ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మరో విడతలో 1,500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని, హన్వాడ మండలానికి అదనంగా మరో 500 ఇళ్లు మంజూరు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హన్వాడ గ్రామంలో కేవలం 16 ఇళ్లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అదే గ్రామంలో వందలాది ఇళ్లను నిర్మిస్తూ పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదలకు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, కల్యాణలక్ష్మి, పంటలపై బోనస్ తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

**35 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 35 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదలకు ఆహారం, సొంత ఇల్లు, పిల్లలకు మెరుగైన విద్య, రైతులకు అండ, ఉచిత విద్యుత్, మెరుగైన రహదారులు వంటి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించాలని, ఎవరేమి చెప్పినా నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల కృష్ణయ్య, సిరాజ్ ఖాద్రీ, టంకర కృష్ణయ్య యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వి.మహేందర్, మహిళా అధ్యక్షురాలు నవనీత, వెంకటయ్య, తిరుపతయ్య, శంకర్ నాయక్, యాదిరెడ్డి, దాసరి రఘు, వివిధ గ్రామా ల సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

# ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి



మహబూబ్ నగర్ ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ జిల్లాలో సేవ్ టెక్నికల్ కోర్స్ సేవ్ పాలిటెక్నిక్ ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జాక్ వ్యవస్థాపకులు పి యు జెఎసి చైర్మన్ పోలే నరేందర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 97 ని మరియు శక్తి స్కీమ్ అని చెప్పి విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నటువంటి తెలంగాణ ప్రభుత్వం ఆ యొక్క 97 జీవోను మరియు శక్తి స్కీమును వెంటనే రద్దు చేసి పాత పద్ధతిలోనే పాలిటెక్నిక్ విద్యను అందించవలసిందిగా అదేవిధంగా పాలిటెక్నిక్ ద్వారా అయితే లాటరల్ పద్ధతిలో సెకండ్ ఇయర్ లో బీటెక్ వెళ్లే అవకాశం ఉంది అక్కడ ఇంజనీరింగ్ కోర్సు ప్రాక్టికల్ మరియు తిరైటికల్ రెండు విధానాల్లో ఈ యొక్క కోర్సు పూర్తి చేసినట్లయితే ఈ యొక్క విద్యార్థు లకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. కనుక ఐటిఐ ని పాలిటెక్నిక్ ని స్కిల్ యూనివర్సిటీ అని చెప్పేసి ఒక లేబర్ యూనివర్సిటీగా తయా రు చేసే విధంగా ఈ యొక్క ప్రభుత్వాలు చేస్తున్నాయి కనుక వెంటనే ఆ అంశాన్ని వెనక్కి తీసుకోవాలి తీసుకుని ఎడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకాలు చేస్తామని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా వారికి వినతి పత్రం విద్యార్థులతో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రాజు పాలమూరు యూనివర్సిటీ స్వేరో అధ్యక్షులు పవన్ కుమార్ ఏఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఉదయ్ కుమార్ బీసీ ఎస్ విద్యార్థి సంఘం అధ్యక్షులు నరేందర్ మరియు ఎంఎస్ఎఫ్ నాయకులు ప్రదీప్ బిఎస్ఎఫ్ వినయ్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

**- విద్యార్థి ఉద్యమం నుంచి సీపీఐ జాతీయ నాయకత్వం వరకు సుధీర్ఘ ప్రస్థానం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**యాదగిరిగుట్ట ఆగష్టు 22 (వార్త వేదిక సూర్య)** : అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున యాదగిరిగుట్ట పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాటాల్లో పాల్గొని, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ వంటి విద్యార్థి, యువజన ఉద్యమాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు, విద్యా సౌకర్యాలు, ఉపాధి, యువత హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలను నిర్మించడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాలనే ఉద్యమంలోనూ ఆయన కీలకంగా పనిచేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ప్రజల పక్షాన నిలిచారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సీపీఐ మద్దతు ప్రకటించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన కాలంలో ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో బలంగా వినిపించారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్య, రైతుల ఇబ్బందులు, కార్మికుల హక్కులు, పేదల సమస్యలు తదితర అంశాలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ లేబర్ చైర్మన్‌గా పనిచేస్తూ కార్మికుల హక్కులు, సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా కృషి చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు మతతత్వానికి వ్యతిరేకంగా, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మికులు --రైతులు--పేదల హక్కుల కోసం వామపక్ష శక్తులను ఐక్యం చేసి ఉద్యమాలను నిర్మించేందుకు కృషి చేశారు.



సురవరం సుధాకర్ రెడ్డి నిరాడంబర జీవితం, ప్రజలతో మమేకమైన తీరు, కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల అచంచలమైన నిబద్ధత, ప్రజా ఉద్యమాల పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోద శ్రీరాములు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి కళ్లేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, మల్లిగుడెం సర్పంచ్ బోధాసు స్వప్న జగన్, మాజీ కో ఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, పేర బోయిన బంగారు, గోపగాని రాజు, మునుకుంట్ల నరసమ్మ, ఆరే పుష్ప, ముక్కెర్ల పెంటయ్య, మద్దూరి భాగ్యమ్మ, తొంటకూరి శేఖర్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## జటంగిబావిలో త్రాగునీటి కష్టాలు ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**మోత్కూరు , ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని జటంగి బావిలో గత 15 రోజులుగా త్రాగునీటి సరఫరా చేసే బోరు కాలిపోవడంతో నీటి సరఫరా నిలిచి పోయిందని ఆ గ్రామస్తులు తెలిపారు. నీటి సరఫరా నిలిచిపోవడంతో తాము (సుమారు 50 కుటుంబాలు) తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శనివారం వారు విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య వివరణ కోరగా పాత మోటర్ పనిచేయకపోవడంతో శనివారం కొత్త మోటర్ ను కొనుగోలు చేశామని ఆదివారం ఫిటింగ్ చేసి నీటి సరఫరా చేస్తామని తెలిపారు. అయినప్పటికీ ప్రస్తుతం మిషన్ భగీరథ నీటి సరఫరా అక్కడ జరుగుతుందన్నారు.ప్రజలకు తాగునీటికి ఏలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు.

## ప్రమాదకర గుంతను పూడ్చివేయించిన కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్



**భువనగిరి టౌన్, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ చౌరస్తా వద్ద ప్రమాదకరంగా మారిన గుంతను మున్సిపల్ సిబ్బంది సహకారంతో కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ పూడ్చివేయించారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అదే ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు బాక్స్ డ్రైన్ నిర్మించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణిని కౌన్సిలర్ కోరారు. సమస్యపై చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి సానుకూలంగా స్పందించి, సంబంధిత మున్సిపల్ అధికారులకు తగిన సూచనలు చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, ఇంజినీర్ రంజిత్, స్థానిక నాయకులు తోట కార్తిక్, ప్రమోద్, బర్రె క్రాంతి, యాదగిరి, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి వర్ధంతి



**వలిగొండ: ఆగస్ట్ 22 ( వార్తా వేదిక సూర్య ) :** కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ- సిపిఐ వలిగొండ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి శృద్ధాంజలి గటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సల్వాద్రి రవీందర్ అధ్యక్షత వహించగా మండల కార్యదర్శి సలిగంజి వీరాస్వామి మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి రాజకీయాలు అలవర్చుకొని దేశ రాష్ట్ర రాజకీయాలలో కీలక భూమిక పోషించారు. బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యులు గా ఈ ప్రాంత త్రాగు సాగు, నీరు కై కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సమస్య ను పరిష్కరించే దిశగా అగ్రగామి పాత్ర పోషించారు. యూపీఏ 1 గవర్నమెంట్ లో ఉపాధి హామీ చట్టాన్ని, సమాచార చట్టం, అటవీ హక్కుల చట్టం మరియు గృహహింస లాంటి అనేక చట్టాలు తీసుకురావడం లో ప్రధాన పాత్ర పోషించారని వారన్నారు. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, రైతు సంగం నాయకులు ఎలగందుల అంజయ్య, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు శీలం స్వామి, సిపిఐ మండల సమితి నాయకులు బాలాగోని సత్యనారాయణ, పోలెపాక యాదయ్య, నరిగే యాదయ్య, సుద్దాల సాయి కుమార్, బోడిగే సుదర్శన్, మచ్చ లక్ష్మి నారాయణ, తాలుక యాదగిరి ,సలిగంజి మచ్చ గిరి,ఎడవల్లి వేణు,యాదమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**మోత్కూరు, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య )** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన దివంగత సురవరం సుధాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ అన్నారు. శనివారం స్థానిక కే.ఆర్. భవనంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రెండుసార్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా, పనిచేయడంతో పాటు మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరిన్ సమస్యలపై పార్లమెంట్ లో గళమొత్తారని తెలిపారు. విద్యార్థి దశ నుంచి అంచలంచేలుగా ఎదిగి సిపిఐ సుధాకర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని తెలిపారు.సిపిఐ పార్టీ బలోపతం చేయడంతో పాటు పేద వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ల శేఖర్ రెడ్డి, బీసీహక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం,వెంకటేశ్వర్లు,ఏఐటియుసి మండల కార్యదర్శి జంగ నర్సయ్య,మండల నాయకులు సిపిఐ తాడూరి లక్ష్మీ నర్సయ్య, గొలుసుల యాదగిరి, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి బోడ సోమనర్సయ్య, టైలర్ సంఘం పట్టణ అధ్యక్షులు నిలిగొండ అశోక్,చిప్పలపల్లి ప్రశాంత్ , కడమంచి భాషా,సాయి, కడమంచి వీరస్వామి, మల్లెబోయిన బుచ్చయ్య, అయిలయ్య,రాజు, గంగాదేవి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సును ప్రారంభించిన దేవస్థానం చైర్మన్ తుమ్మల



**వలిగొండ: ఆగస్టు 22 ( వార్తా వేదిక సూర్య ) :** వలిగొండ మండల పరిధిలోని మత్స్యగిరి గుట్టకు నూతన బస్సును మత్స్యగిరి గుట్ట నుండి దిల్ సుక్ నగర్ వరకు గుట్టకు వచ్చే ప్రయాణికులకు హైదరాబాద్ వెళ్లడానికి స్థానిక నాయకులు, కాలనీవాసులు హైదరాబాద్ డిపో వారికి అర్జీ పెట్టుకోగా శనివారం దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ మరియు డైరెక్టర్లు కొబ్బరికాయ కొట్టి పంతులు పూజ కార్యక్రమాలు నిర్వహించి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు,ఆలయ అర్చకులు,సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పున్న జగన్మోహన్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట ఆగస్టు 22( వార్త వేదిక సూర్య) :** రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్‌లో కేక్ కట్ చేసి, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పున్న జగన్మోహన్‌కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్, మొహమ్మద్ నాసర్, వనం చంద్రశేఖర్, సాల్వేర్ అశోక్, జిల్లా వెంకటేశం, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, పెద్దగోని వెంకటేష్, కేశవదాసు వెంకటేశం, మేడి రాములు, కొమ్ము రామస్వామి, మోటి మహేష్, బండ లింగస్వామి, నకిరేకంటి సుదర్శన్, రుద్రాల విక్కీ, మొహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ జానీ, కోనూరు కృష్ణ, రామచంద్రారెడ్డి, మద్దపురి ఐలయ్య, గోగు హరిప్రసాద్, మేడి స్వామి, కన్న గంటల రాహుల్, చెరుకూరి నవీన్, పున్న అమరేందర్, అప్పం గోయల్, గుండు శాంతికుమార్, పున్న వెంకటేశం, రాపర్తి వెంకటరామిరెడ్డి, మొహమ్మద్ అజార్, కక్కిరేణి రవీందర్, చింతల కృష్ణ, కేశవదాసు ఉదయ్, భైరబోయిన శోభ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి సురవరం

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్ ఆగస్టు 22 వార్తా వేదిక సూర్య**

ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి శనివారం పూలమాల వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశ వ్యాపితంగా సిపిఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని,2012 నుండి 2019 వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా1998, 2004 సంవత్సరాలలో 2 పర్యాయలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారని, ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు.నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్



సమస్య పరిష్కారం కోసం, రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజి రద్దు చేయించడంలో జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని, ఆయన ఎంపీ ఉన్న సమయంలో డిండి,నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు .ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని అలాంటి నాయకుడు నేడు మనమధ్య లేకపోడం, దేశ ప్రజలకు, జూ× పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని వారి స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, ఎస్ ఏ రహమాన్, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్, మనోహర్ , తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- రామన్నపేట మెజిస్ట్రేట్ సత్తయ్య**

**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య):** బాల్య కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఆ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మానసిక, శారీరక వేధింపులు ఎదురైనప్పుడు విద్యార్థులు అనుసరించవలసిన పద్ధతులు మెలకువలు అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు,ఎక్కడ జరిగిన విద్యార్థులు 1098,100,108, 112 టోల్ ఫ్రీ నెంబర్ల ను కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మారెడ్డి అధ్యక్షత జరగగా ప్యానెల్ అడ్వకేట్లు కూనూరు శ్రీనివాస్,గడ్డం నర్సింహ్మ,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న,పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్న దేవి, అగ్రి లీగల్ క్లినిక్ కానుగంటి శ్రీశైలం,పారా లీగల్ వాలీంటర్ కురిమేటి యాదయ్య,ఇటికాల లింగయ్య,ఉపాధ్యాయులు సరిత, లక్ష్మణ్, మహేష్, నరేష్, వెంకటేష్, కళ్యాణి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పట్ల వివక్షత చూపుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**




**వలిగొండ: ఆగస్టు 22 ( వార్తావేదిక సూర్య ):** బీసీల పట్ల వివక్షత చూపుతూ బీసీ కులగనున అశాస్త్రీయంగా, అస్పష్టతగా కుల గణన చేసి చేతులు దులుపుకున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అధ్యక్షతన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 90 శాతం జనాభా ఉన్న బీసీ జాతికి దక్కాల్సిన వాటా దక్కకుండా ప్రధానమంత్రి మోదీ బీసీలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలు, సెప్టెంబర్ 20న దేశవ్యాప్తంగా ఉన్న బీసీ ప్రతినిధులను రాష్ట్రానికి ఆహ్వానించి ప్లీనరీ నిర్వహించి నవంబర్ లో లక్ష మందితో పార్లమెంటు ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నాన చర్ల రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వరికుప్పల మధు,బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నరేష్ ప్రజాపతి,గూడూరు భాస్కర్ అనంతుల సాయి,పబ్బు స్వామి గౌడ్, పాల్గొన్నారు.

## గురు పురస్కారం అందుకున్న యాదాద్రి జిల్లా ర్యాకల రాజు (ఆర్.ఆర్) గురుస్వామి




**యాదగిరిగుట్ట ఆగష్టు 22 (వార్త వేదిక సూర్య) :** మహా శాస్త్ర సేవా సంఘం ఆధ్వర్యంలో 'గురు పురస్కారం--2026' కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శబరిమల పందల రాజు వంశస్థులు సురేష్ వర్మ గురుస్వామి హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ర్యాకల రాజు గురుస్వామి (ఆర్.ఆర్) కు గురుస్వామి పురస్కారం లభించింది. పందల రాజు వంశస్థుల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వామిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ప్రదీప్ తాంత్రి గురుస్వామి, కార్యక్రమ నిర్వాహకులు ఉప్పల్ రాజు, ఎరుకల సంజేయ్ గురుస్వామి, గొప్పగాని బాలకృష్ణ స్వామి, సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య విద్య వ్యవస్థ పైనే దాడి

**మోత్కూరు, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ):** విద్యా వ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరికి భద్రత రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ మండల అధ్యక్షులు ఓ సత్యనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపా రెడ్డిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయులపై దాడి కాదు.. సమాజ భవిష్యత్ పై దాడి నేనని పేర్కొన్నారు. నేటి విద్య వ్యవస్థలో కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు ధోరణి ఆందోళనగా ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు బయ్యని రాజు,మరియన్న తదితరులుపాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 95 || ఆదివారం ఆగస్టు, 23, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమన్వయ సమావేశం

**రామన్నపేట ఆగస్ట్ 22 (వార్తా వేదిక సూర్య )**
రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. 2026 సెప్టెంబర్ 12వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో, అధిక సంఖ్యలో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించి, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి శ్రీమతి జి. సబిత, సీనియర్ సివిల్ జడ్జి--కమ్--చైర్మన్, మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి. రత్నకుమారి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి శ్రీ డి. సత్యయ్య పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకొని వీలైనన్ని ఎక్కువ కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల సమయం, వ్యయం ఆదా కావడంతో పాటు కక్షిదారులకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశానికి రామన్నపేట సబ్-ఇన్‌స్పెక్టర్, మోత్కూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు కోర్టు కానిస్టేబుళ్లు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించేందుకు న్యాయశాఖ, పోలీసు శాఖలు పరస్పర సమన్వయ ంతో పనిచేయాలని, కేసుల పరిష్కారానికి అవసర మైన సహకారం అందించాలని సమావేశంలో సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయ వంతం చేసి, ఎక్కువ సంఖ్యలో కేసులను రాజీ ద్వారా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, న్యాయవాదులు



మరియు కక్షిదా రులు సహకరించాలని మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట కోరింది

# ట్రినిటీ హైస్కూల్లో బలవర్ధకమైన ఆహార పదార్థాల ప్రదర్శన



**చౌటుప్పల్ ఆగస్టు 22 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ కిడ్స్ జోన్ లో శనివారం కూరగాయల మరియు పండ్లు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనకు స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల చేతుల మీదుగా ఈ ప్రదర్శనను ప్రారంభించడం జరిగినది అనంతరం డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ వివిధ రకాలైన కూరగాయలు మరియు పండ్లను ప్రదర్శనగా ఉంచి చిన్నపిల్లలకు చూపించడం వల్ల పిల్లలకు వివిధ రకాల కూరగాయల పేర్లను మరియు వివిధ రకాల పండ్లను గుర్తించడం తేలికవుతుందని అన్నారు. అలాగే ఈ ప్రదర్శన చేయడం వల్ల పిల్లలకు కూరగాయల పేర్లు వాటి ఆకారాలను చూసి గుర్తించడము సులువుతుందని వారిలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని మానసిక ఆలోచన పెరుగుతుందని అన్నారు అలాగే వివిధ రకాల కూరగాయలు మరియు పండ్లను తినడం వలన పిల్లలకు మానసికంగా మరియు శారీరకంగా అభివృద్ధి ఉంటుందని పిల్లలకు వివిధ రకాల కూరగాయలు పండ్ల ఉపయోగాలు తెలుసుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు కోఆర్డినేటర్స్ స్వరూప భార్గవి మౌనిక మరియు ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి ఝాన్సీ సుమలత అశ్విని శిరీష అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్ ఆగస్టు 22 వార్తా వేదిక సూర్య :** ఎల్ఐసీ చౌటుప్పల్ శాఖ ఏజెంట్స్ అసోసియేషన్ యూనియన్ బిఎంఎస్ అనుబంధం సంఘమైన బిఎల్ఐఏఎస్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లింగోజిగూడెం ఎన్‌హెచ్-9 సమావేశ మందిరంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల విజయ్‌కుమార్, అధ్యక్షుడు ఏ.బుచ్చిరెడ్డి సమక్షంలో ఎన్నికను నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా గంజి నరహరి, ప్రధాన కార్యదర్శిగా పర్నె శ్రీనురెడ్డి, కోశాధికారిగా చీకూరి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా బొంగు రమేష్‌గౌడ్, గుర్రం శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పద్మగోని శ్రీశైలం, డివిజన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చినుకని మల్లేశం యాదవ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పర్నె రాజిరెడ్డి, పి.భాస్కర్‌రెడ్డి, బి.అంజయ్య, సీహెచ్.సైదులు, షణ్ముఖచారి, బత్తుల ప్రభాకర్, అంజయ్య, వి విజయ్ కుమార్, జనార్దన్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సులు



**భువనగిరి, ఆగస్టు 22,వార్త వేదిక సూర్య :** విద్యార్థులకు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు రాజ్యాంగబద్ధంగా నడుచుకునేలా చైతన్యం కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు మిషన్ ఫర్ బాల శిక్ష, సురక్ష మరియు న్యాయ్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని బగాయత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.కె. ఆరిఫ్ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు విద్యార్థులకు వివిధ చట్టాలు, వాటి ద్వారా లభించే హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా భువనగిరిలోని సి.ఎస్.ఎన్.ఆర్. జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ లీగల్ లిటరసీ క్లబ్ విద్యార్థులకు ప్యానెల్ లాయర్ ఆకుల మల్లేశం న్యాయ సేవాధికార సంస్థ చట్టం, దాని పరిధులు, న్యాయ సేవలపై వివరించారు. విద్యార్థులచే ఏర్పాటు చేసిన లీగల్ లిటరసీ క్లబ్ ద్వారా న్యాయ విజ్ఞాన చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, రాజ్యాంగబద్ధంగా నడుచుకోవడంతో పాటు విద్యార్థి దశ నుంచే చట్టాలు, వాటి ద్వారా ఏర్పడిన హక్కులను తెలుసుకుని రేపటి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకుల మల్లేశం సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇన్‌చార్జి, లెక్చరర్ నవనీత్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యాలయంలో వైభవంగా శ్రావణ బోనాల ఉత్సవాలు

**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 22, (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని బోనాల వేడుకలను అత్యంత వైభవంగా, అంబరాన్నంటేలా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ వేడుకల్లో విద్యార్థులు అమ్మవార్లు, పోతురాజుల వేషధారణలో ఆధ్యాత్మికంగా అలరించడమే కాకుండా, తమ నృత్యాలతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా చిన్నారులు తీర్చిదిద్దిన బోనాలతో పాఠశాల ఆవరణలో కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తొర్ర విష్ణు, ప్రిన్సిపల్ పంజాల నరసయ్య, వైస్ ప్రిన్సిపాల్ కొమరిశెట్టి



ఐలయ్యలతో పాటు ఉపాధ్యాయులు చెరుకు విష్ణు యాసిన్, సుధాకర్, లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, రేణుక, లక్ష్మి, లావణ్య, స్వాతి, రోజ తదితరులు పాల్గొన్నారు.

# టి.బి. పేషంట్లకు పౌష్టికా ఆహార కిట్ల పంపిణీ

**చౌటుప్పల్ ఆగస్టు 22 వార్తా వేదిక సూర్య :** లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా అధ్యక్షతన శనివారం చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్ మరియు బద్దం లింగారెడ్డి సౌజన్యంతో చౌటుప్పల్ లోని టి.బి.(క్షయ) వ్యాధితో బాధపడుతున్న పేషెంట్లకు పౌష్టిక ఆహార కిట్ల ను ఎం. మనోహర్, యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ. ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టి.బి. వ్యాధితో బాధపడుతున్న వారు వైద్యుల సూచన, మందులను క్రమం తప్పకుండా తీసుకోవడంతోపాటు, శరీరానికి అవసరమైన పోషకాలను అందించి పౌష్టిక ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన టిబి పేషెంట్లకు అండగా నిలిచి, వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు తమ వంతు సహకారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. విశిష్ట అతిథి చౌటుప్పల మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రోగులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాతలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే మరింత మందికి ఆరోగ్య సేవలు అందించవచ్చు అని తెలిపారు. దేశంలో పోలియోను ఏ విధంగా అయితే నివారి



ంచగలిగాము అదేవిధంగా టిబి వ్యాధిని కూడా నివారించేంతవరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ వంశీ, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, ట్రస్టు కార్యదర్శి మోగుదాల రమేష్ గౌడ్, కోశాధికారి గోశిక కరుణాకర్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎండి అతః పాషా, చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరావు, డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ కాటంరాజు, దాచేపల్లి రాజు గుప్తా, బత్తిని రఘు గౌడ్, బద్దం లింగారెడ్డి, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, కొసనం రాంరెడ్డి, కటకం ప్రశాంత్, నాంపల్లి రమేష్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా సోమయ్య

**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య ):**
జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులుగా అడ్డగూడూరు మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన మందుల సోమయ్యను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చేతుల మీదుగా హైదరాబాద్ లో ఆయన నివాసంలో అందుకున్నారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియమాకానికి సహకరించిన ఎమ్మెల్యే సామేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య, టీపీసీసీ రాష్ట ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు తదితరులు



పాల్గొన్నారు.

# ఎస్టీ మోర్చా జిల్లా కోశాధికారిగా ఆంజనేయులు నియామకం



**మోత్కూరు, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య ):** భారతీయ జనతా పార్టీ అనుబంధంగా ఎస్టి మోర్చా సూర్యాపేట జిల్లా కోశాధికారిగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన బెల్లంకొండ ఆంజనేయులును నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు సక్రు నాయక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్టీ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని తెలిపారు. తన నియమానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సక్రునాయక్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాలా మంజులా రెడ్డి లకు ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీల అభ్యున్నతికి కృషి చేస్తా



**మోత్కూరు, ఆగస్టు 22 ( వార్త వేదిక సూర్య):** బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు దొంతర పోయిన సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు కావొస్తున్న ఇంకా బీసీలు వెనుకబడిపోతున్నారని అన్నారు. ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడిగా తనను నియమించిన జిల్లా,మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛత, దేశభక్తిపై యువతకు అవగాహన

**భువనగిరి టౌన్, ఆగస్టు 22 (వార్త వేదిక సూర్య):** భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మై భారత్--నవభారత్ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడా, హర్ ఘర్ తిరంగా ర్యాలీ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ పాల్గొని విద్యార్థులు, యువతకు స్వచ్ఛత, దేశభక్తి, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు దేశం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు వెంకటేశం, హరికృష్ణ, ఇమ్రాన్, శ్రీనివాస్ రెడ్డి, సుమా, అవనీధర్, నర్సింహా, నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి విలువలను యువతలో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# సెప్టెంబర్ 05, 06న యాదగిరిగుట్టలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలు

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ**

**భువనగిరి టౌన్ వార్త వేంక సూర్య :** సెప్టెంబర్ 05, 06 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సి ఐ టి యు రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షు లు మాయ కృష్ణ గారు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం రోజు మున్సిపల్ కార్మికులకు కరపత్రం విడుదల చేస్తూ మున్సిపల్ కార్మికుల కు డ్రైవర్ వేతనం ఇవ్వకుండా లేబర్ జీతం ఇస్తూ డ్రైవర్లను మోసం చేస్తున్నారు మున్సిపల్ చైర్ పర్సన్ గారికి తంగళ్ళపల్లి శ్రీవాణి రవి గారికి, కమిషనర్ గారికి



దృష్టి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా వహిస్తున్నారు వారికి న్యాయమైన డ్రైవర్ వేతనాలు ఇవ్వకుంటే జరగబోయే పోరాటాలకు అధికారులు బాధ్యత వహించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు అఖిల భారత నాయకత్వం హాజరగుచున్నారని , రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముఖ్య మైన ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను నయా బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్ కోడ్లను బలపరుస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. జీవో ఎం.ఎస్.నెం. 6 ద్వారా కనీస వేతనాల అమల్లో జరుగుతున్న లోపాలను సరిదిద్ది, శాస్త్రీయంగా వేతనాలను సవరించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య, పెంబర్తి రాజు, నరేందర్, ఉమేష్, రాజేష్. రాములు, కరికాల మల్లికార్జున్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**